# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 19-04-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-04-19 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-04-20 | 2022-04-21 | 2022-04-22 | 2022-04-23 | 2022-04-24 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 4.0 | 1.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 37.8 | 38.0 | 38.3 | 38.5 | 38.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.0 | 25.8 | 25.0 | 25.9 | 26.1 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 64 | 67 | 69 | 66 | 68 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 41 | 46 | 40 | 35 | 38 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 5.0 | 5.0 | 5.0 | 4.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 160 | 140 | 160 | 130 | 160 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 4 | 2 | 6 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడా తేలికపాటి జల్లుల కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 37-38 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రబీ వేరుశనగ కోత చేపట్టుతున్న రైతులు విత్తనం కొరకు వాడు కాయలను వేసవిలో నేరుగా మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

తేలికపాటి వర్ష సూచన ఉన్నందున కళ్లాలపై వున్న ధాన్యాన్ని ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వేసవి వేరుశనగగా ఏప్రిల్ మాసంలో వేరుశనగ విత్తుకొనే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు మొదలు కుళ్ళు శిలీంద్రం తెగులు ఆశించకుండా విత్తన శుద్ధి తప్పకుండా చెయాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకొజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున విత్తుకోవాలి. |
| వరి | • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మైజ్ | • ప్రస్తుతం వేసవి పంటగా గడ్డి జొన్న, గడ్డి మొక్కజొన్న వంటి పంటలు విత్తుకొనే రైతులు బాల్య దశలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా బాల్య దశలో వేపనూనె 5 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకొని 15 రోజుల తరువాత థయోడికార్బ్ 2 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున మిరప పంటలో తామర పురుగులు మరియు తెల్ల నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. తామర పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేదా) స్పైనోసాడ్ 0.25 మి.లీ (లేదా) డైమీథోయేట్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్లనల్లి నివారణగా డైకోఫాల్ 5 మి.లీ. (లేక) ఒమైట్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |

## పశువులు ప్రత్యేక సలహా:

| పశువులు | పశువులు ప్రత్యేక సలహా |
|---|---|
| కా | • ప్రస్తుతం ఏప్రిల్ మాసంలో అధిక ఉష్ణోగ్రతలు వుండే అవకాశం ఉన్నందున అన్ని వయసుల పశువులు ఉష్ణ తాపానికి గురి కాకుండా ఎండ తీవ్రత లేకుండా అనుకూలంగా పశువుల కొట్టాలలో వసతి కల్పించాలి. • గాలి, వెలుతురు ప్రసరించేలా పాకలో చల్లని వాతావరణం ఉండేలా పాకల ఇరువైపుల గోనె పట్టలను వేలాడదీసి నీటితో తడపాలి. • తాగుటకు శుభ్రమైన చల్లని తాగునీటిని,గంజి, జావ వంటి సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని అందించాలి. ఎండు మేతలను యూరియా ద్రావణంలో శుపోషకశం చేసి మేతగా అందించాలి. • మినరల్ మిక్చర్, ఉప్పు, కలిపిన ద్రావణం ఇవ్వడం, సమీకృత దాణా అందించడం, మేతలో పోషక విలువలు తగు పాళ్లలో ఉండేలా చూసి దాణాలో పొటాషియం మరియు సోడియం మోతాదును పెంచాలి. |